కర్నూలు | నంద్యాల
వార్త
26 మే, 2024 ఆదివారం పేజీలు 4

# శ్రీ మద్దిలేటిలక్ష్మినరసింహస్వామి ఆలయానికి రూ.7.14లక్షల ఆదాయం

**బేతంచెర్ల,మే25,ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి శనివారం రూ.7,14,815లు ఆదాయం చేకూరినట్లు ఈవో రామాంజనేయులు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి, శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని వివిధ రూపాల్లో మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి దర్శనం టిక్కెట్లు, వసతి గదుల అద్దెలు, విరాళాలు, వివిధ సేవల రూపంలో ఈ మొత్తం చేకూరినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా గోస్పాడు మండలం దీబగుంట్ల గ్రామానికి చెందిన బాలతిమ్మయ్య జ్ఞాపకార్థం ఆయన భార్య గుండంపాటి శివలక్ష్మమ్మ రూ.50వేలు విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు. అలాగే నంద్యాల పట్టణానికి చెందిన మద్దిలేటి అనే భక్తుడు స్వామి వారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన కార్యక్రమానికి 6క్వింటాళ్ల బియ్యం ఇచ్చినట్లు ఈవో తెలిపారు.



## ఓట్లలెక్కింపులో నిభందనలు ఖచ్చితంగా పాటించండి - కలెక్టరు

ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు



2లో

**నంద్యాల, మే 25,ప్రభాతవార్తప్రతినిధి :** సార్వత్రికి ఎన్నికల ఓట్ల లెక్కింపువచ్చే నెల 4వ తేదిన జరిగినుందని ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఎన్నికల కమీషన్ నిబందనలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అదికారి కలెక్టరు డాక్టరు కె.శ్రీనివాసులు రిటర్నింగ్ అదికారులు ఏఅర్ఓలు అడిషినల్ ఏఅర్ఓలను అదేశించారు. శనివారము సాయంత్రము కలెక్టరెట్‌లోని సెంటినరీ హాలుల్లో ఈవీయంలు ఈటిపిబియంలెస్ పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుపై సంబందిత అదికారుల శిక్షణా కార్యక్రమంలో కలెక్టరు పాల్గొన్నారు. జాయింట కలెక్టరు టి.రాహుల్‌కుమారరెడ్డి డిఅర ఓ ఏ.పత్మజ, అన్నిఅసెంబ్లీ నియోజక వర్గాల రిటర్నింగ్ అదికారులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబందించి జూన్ 4వ తేది ఉదయంయ 8గంటలకు ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మొదలవుతుందని అరగంట అనంతరము ఉదయంయ 8.30గంటలకు ఈవీయంల ఓట్ల లెక్కింపును ప్రారంబించాలన్నారు.కౌంటింగు సిబ్బంది అందరూ ఉదయం 6గంటలకే చేరుకుని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో కౌంటింగు సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని ఎన్నికల కమీషన్ అదేశాలకు అనుగుణంగా నిబందలను ఖచ్చితంగా పాటిస్తూ లెక్కింపు ప్రక్రియను పూర్తి చేయాలని అదేశించారు.ఎక్కడా సొంత నిఒర్ణయాలను తీసుకోకూడదని స్పస్మటు చేశారు.

# ఓట్ల లెక్కింపు..అభ్యర్థుల భవితకు మలుపు...

:-పోలైన ఓట్లు ప్రాతిపదికన రౌండ్లు నిర్ణయం...

:-కౌంటింగ్‌కు రౌండ్లు లెక్కింపే కీలకం..



2లో

పోలింగ్ ముగిసింది.. ఇక మిగిలింది ఓట్ల కౌంటింగ్(లెక్కింపు) మాత్రమే.. దీంతో ఓట్ల లెక్కింపు పోటీలో నిలుచున్న అభ్యర్థుల భవిష్యత్తుకు ఇది మలుపుగా మారుతుందని చెప్పవచ్చు.. ముఖ్యంగా అందరి చూపు రానున్న కౌంటింగ్ పైనేఉంది..దీంతో అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకుంది.. కౌంటింగ్‌లో తమ భవిత ఎలా ఉంటుందోనని దేవుళ్లకు ప్రార్థిస్తున్నారు..ఎన్నికల కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేసింది ఎన్నికల సంఘం. చీమ చిటుక్కుమన్నా సరే ఇట్టే పసిగట్టేలా మూడెంచల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేసారు..అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలతో పాటు కేంద్ర బలగాలు,స్థానిక పోలీసులతో హై సెక్యూరిటీ కొనసాగుతోంది..ఈవీఎంలు భద్రపరిచిన రూమ్‌లకు లోపల, బయట సీసీ కెమెరాలుఅమర్చి ప్రత్యేక నిఘా ఉంచారు. స్ట్రాంగ్ రూమ్‌లోకి వెళ్లేందుకు ఒకే ఎంట్రీ, ఎగ్జిట్ ఉండేలా ఏర్పాట్లు చేయడంతో పాటు స్ట్రాంగ్ రూమ్‌కు డబుల్ లాక్ సిస్టమ్ పెట్టారు.. అంతేకాక కౌంటింగ్‌కు సంబందించి జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేసారు.. అయితే ఎన్నికల పోలింగ్‌ముగిసిన తరువాత అధికారులు ఓట్ల లెక్కింపులో ప్రతీ అంశాన్ని చాలా జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు.. **కోసిగి, మే 25, ప్రభాతవార్త :**



ఎని ్నకల సంఘంనిబంధనల మేరకు ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు మొదలవుతుంది.. కానీ దీన్ని కోసం ముందు నుంచే కసరత్తుచేపట్టారు.. లెక్కింపుకు 4 గంటలకు ముందు నుంచే అధికారులు తమ పనుల్లో నిమగ్నమవుతారు.. సిబ్బంది తమకు కేటాయంచిన లెక్కింపు కేంద్రాలకు తెల్లవారు జామున 4 గంటలకు వెళ్లాల్సి ఉంటుంది..5 గంటలకు వారికి లెక్కింపు చేయాల్సిన టేబుల్స్‌ను చూపిస్తారు..కాగా సంబందిత నియోజకవర్గ రిటరి ్నంగ్ అధికారి సిబ్బందితో ప్రమాణం చేయిస్తారు..లెక్కింపులో గోప్యత పాటిస్తామని వారు ప్రమాణం చేస్తారు.. ఇక 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మొదలవుతుంది.. ఇది ఎనిమిదిన్నర గంటల వరకు సాగుతుంది.. ఒకవేళ పోస్టల్ ఓట్లు ఎక్కువగా ఉండి సమయం పడితే ఆ లెక్కింపు కొనసాగిస్తూనే ఈవీఎంల ఓట్ల లెక్కింపు కూడా చేస్తారు.. ఒక నిమిషానికి మూడు పోస్టల్ బ్యాలెట్లు లెక్కిస్తారని అంచనాగా ఉంది..

# రోహిణీ చల్ల..చల్లగా...



**కోసిగి, మే 25, ప్రభాతవార్త :** రోహిణీ కార్తెలో రోళ్లు పగిలే ఎండలు ఉంటుందని అనాధిగా వస్తున్న నానుడి.. అంతేకాక సూర్య ప్రభావం ఎక్కువగా ఉంటూ ఎండలు మండేపోయే కాలం ఈ రోహిణీ కార్తె.. అయితే అందుకు భిన్నంగా రోహిణీ కార్తె వచ్చింది..బంగాళఖాతంలో ఏర్పడిన తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల శనివారం నుండి ప్రారంభమైన రోహిణీ కార్తె చల్ల..చల్లగా మారింది..సామెత ప్రకారం రోహిణీ కార్తెలో రోళ్లు బద్దలవుతాయంటారు.. కానీ తుఫాన్ ప్రభావంతో మరో రెండు మూడు రోజులు వర్షాలు కురుసస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తుండడంతో శనివారం నుండి ప్రారంభమయ్యే రోహిణీ కార్తె చల్లగా ఉండే పరిస్థితులు కనబడుతున్నాయి.. కానీ కొందరి పండితుల అభిప్రాయం ప్రకారం ఏ కార్తె అయినా 14 నుండి 15 రోజుల పాటు ఉంటుందని మిగిలిన మూడు పాదాల్లో రోహిణీ తన ప్రభావానన్ని చూపిస్తుందనితెలుపుతున్నారు.. ఇదిలా ఉండగా గత రెండు రోజుల పాటు కురిసిన వర్షాలకు వాతావరణం చల్లబడడమే కాకుండా జనజీవనానికిఅంతరాయం ఏర్పడింది..కురుస్తున్న వానలకు చిన్నచిన్న గుంతలు, రహదారులలో నీరు నిలిచిపోయాయి..



## వైభవంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు,మే25,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం మూల నక్షత్రాన్ని పురస్కరించుకోని శనివారంనాడు శ్రీస్వామిఅమ్మవార్లకు దేవస్థానం ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్నికాంక్షిసూ ్త అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది.ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ, పుష్పార్చనలు జరిపించబడ్డాయి.



# ఈనెల 28వ తేదీలోపు అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి సృజన

**కర్నూలు, మే 25, ప్రభాతవార్త :** ఈనెల 28వ తేదీలోపు కౌంటింగ్ నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి సృజన అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం ఆర్వోలు, ఏఆర్వోలు, కౌంటింగ్ నోడల్ ఆఫీసర్లు,స్పెషల్ ఆఫీసర్‌లతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ హాల్‌ల లోపల, బయట ఇప్పటికే నిర్దేశించిన విధంగా అన్ని ఏర్పాట్లను ఈనెల 28వ తేదీలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుని, ప్రతి నియోజక వర్గానికి ఒక ఏజెంట్ ఐడెంటిఫికేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు.అలాగే మొబైల్ డిపాజిట్ సెంటర్, లంచ్ టెంట్లు కూడా ఏర్పాటు చేయాలని డిఆర్ఓ, ఆర్ అండ్ బి ఎస్ ఈ లను ఆదేశించారు. ఇందులో పని చేసే సిబ్బందికి గుర్తింపు కార్డులు ఇచ్చే ప్రక్రియ కూడా 28వ తేదీ లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 29 వ తేదీన ఏర్పాట్లకు సంబంధించిన అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.ఆర్వో లు, సంబంధిత



ఎస్డిపిఓ లతో కలిసి అభ్యర్థులు, పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో మీటింగ్ ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కౌంటింగ్ సెంటర్లో ఏ గేట్ నుండి ఎవరిని అనుమతిస్తారు, ఎక్కడ మొబైల్స్ డిపాజిట్ సెంటర్లు పెట్టారు, వారి వెంట ఏమేమి తీసుకురావాలి అన్న విషయాలపై వారికి ఆర్వో లు, ఎస్డిపిఓలు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశాన్ని కూడా 28వ తేదీ లోపు పూర్తి చేయాలని సూచించారు. జిల్లా స్థాయిలో 30వ తేదీన తాను, ఎస్పీ కలిసి పార్లమెంట్ అభ్యర్థులు, పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తానని కలెక్టర్ తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ ఇన్చార్జిలు,సీలింగ్ ఇన్చార్జిలు, టేబులేషన్ టీములకు వారి విధులకు సంబంధించిన అంశాలను ప్రాక్టీస్ చేయించాలని కలెక్టర్ సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కి సంబంధించి అభ్యర్థులు రానిపక్షంలో, ఏజెంట్లు కూడా స్పష్టంగా కన్పించే విధంగా టేబుల్స్ దగ్గరగా వేయించాలని కలెక్టర్ సూచించారు.. జూన్ మూడవ తేదీన డిస్ట్రిక్ట్ ట్రెజరీ నుండి పోస్టల్ బ్యాలెట్ బాక్స్‌ను రాయలసీమ యూనివర్సిటీకి తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..

# పుష్ప దెబ్బ కింద స్థాయి పోలీసులకు ప్రాణసంకటం - విఅర్‌కు ఇద్దరు

యస్‌పి, డియస్‌పి,సిఐలపై విచారణ









**నంద్యాల, మే 25,ప్రభాతవార్తప్రతినిది :** సార్వత్రిక ఎన్నికల ప్రచారములో బాగంగా సినీనటుడు పుష్ప(అలు అర్జున్) నంద్యాలకు రావడముబుతో బారీగా అబిమానులు గుమిగూడటముతో దాని పలితము కింద స్థాయి సిబ్బందిపైమొదటి వేటు పడింది.వివరాలోకి వెల్లితే 2024 సార్వత్రిక ఎన్నికల కోసంనంద్యాల వైసిపి పార్టి టికెట్టును నంద్యాల సిట్టింగ్ యంయల్ఎ శిల్పారవిచంద్రకిశోరురెడ్డికి రెండవ మారు పార్టి టికెట్టు కేటాయించింది. అయితే ప్రచారము తెలుగు దేశం వైసిపిలు నీవ్వా నేనా అనే రీతిలో ప్రచారము సాగించారు. అయితే ప్రచారము చివరి రోజున మే 11వ తేదిన సినీ నటుడు అల్లు అర్జున్ తిరుపతి వెళ్లుతూ తన సతీమణి ద్వారా మిత్రుడైన శిల్పారవి ఇంటికి బ్రేక్ పాస్టుకు రావడము జరిగింది. అయితే ఎన్నికల కోడ్ ఉన్నందున ర్యాలీలు,జెండాలు పట్టుకోవడము లాంటివి చేస్తే ముందుగా అనుమతి తీసుకోవాలి. అయితే అనుకోండా మార్గ మద్యలో నుండి ఇంటికి వస్తున్నాని చెప్పడము శిల్పారవి అనుమతి తీసుకోలేదని అంటున్నారు. అయితే సనీ నటుడు కావడముతో ఒక్క సారిగా అబిమానులు వేల సంఖ్యలో గుమిగూడారు. దీనితో అతని వారికి అబివాదము చేయక తప్పలేదు.అయితే దీనిపై ఈసి అగ్రహము వ్యక్తం చేసింది. అయితే కోడ్ అమల్లో ఉన్నందున ఉల్లంఘన చేశారని బారీ ర్యాలీ చేయకూడదని ఈసి అల్లుఅర్జున్‌కు, నోటీలు జారీ చేశారు. జిల్లా యస్‌పికి కూడా నోటీసులు ఇవ్వడము జరిగింది. కోడ్ అమలుల్లో ఉండగా బారీ జనసమీకణ చేయకూడదు,అ సమాచారమును ఉన్నతాదికారులకు ఇవ్వలేదనే అయితే ఎట్టకేలకు స్పెషల్ బ్రాంచీ కానిస్టేబుల్స్ నాగరాజు, స్వామి నాయక్‌లను విఅర్‌కు పంపుతూ ఉత్తర్వులు జారీ చేశారు. పుష్ప పుణ్యమా అంటు ఇద్దరు కానిస్టేబుల్స్‌పై వేటు వేశారు.

# పదవతరగతి పరీక్షల్లో వింత

- హాజరయిన విద్యార్థుల కంటే...
- గైర్హాజరయిన విద్యార్థుల సంఖ్య ఎక్కువ

**నంద్యాల విద్య, మే 25, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు జిల్లాలో పదవ తరగతి పరీక్షకు హాజరయిన వారి కంటే గైర్హాజరయిన విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండడం విద్యార్థులకు పరీక్షల పట్ల అనాసక్తి పెరగడం విశేషం. పరీక్షలు రెండవ రోజు అయిన హిందీ పరీక్ష ఎలాంటి అవాంఛనీయసంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య సజావుగా జరిగింది. కర్నూలు జిల్లాలో 1,151 మంది విద్యార్థులు పరీక్షకు నమోదు చేసుకోగా వారిలో కేవలం 378 మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యారు. 773 మంది విద్యార్థులు గైర్హాజరయినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె సామ్యూల్ తెలిపారు. న ంద్యాల జిల్లాలో 27 పరీక్షా కేంద్రాల్లో 1,888 మంది విద్యార్థులు పరీక్షకు ధరఖాస్తు చేసుకోగా వారిలో కేవలం 671 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. 1217 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. రెండు జిల్లాలకు కలిపి 1.990 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారు. విద్యార్థులు పరీక్షలు రాయడానికి ఎందుకు అనాసక్తి చూపుతున్నారన్న అంశంపై ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. విద్యార్థుల తల్లిదండ్రులు కూడ ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోకపోవడం పరీక్షలు రాయకపోవడంతో మరో ఏడాది వృధా అవుతుందన్న అంశం విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిసి కూడ పరీక్షలకు గైర్హాజరు కావడంపై విద్యాభిమానుల్లో అందోళన వ ్యక్తం అవుతుంది.



# ఉరుములు మేరుపులు గాలి వాన భీభత్సం



2లో

**గోనెగండ్ల మే 25 ప్రభాతవార్త :** గోనెగండ్ల మండల పరిధిలోని పలు గ్రామాలలో శుక్రవారం రాత్రి నుంచి శనివారం తెల్లవారుజామున వరకు ఉరుములు,మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో మండలంలోని పలు గ్రామాలు అతలాకుతలమయ్యాయి.ఈదురు గాలుల కారణంగాోనెగండ్ల,పుట్టపాశం,గాజులదిన్నె,గంజహళ్ళి,ఐరాన్‌బండ,నెరుడుప్పల,కులుమాల,గ్రామాలతో పాటు పలు గ్రామాలలో దాదాపు 200 విద్యుత్ స్థంభాలు నెలకొరిగాయి.అలాగే దాదాపు 100 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ గాలి వానకు కిందపడ్డాయి.300 చెట్లు నేల కొరిగాయి.ఉరుములు,మెరుపుల కారణంగా పంట పొలాల్లో ఉన్న రైతులు, గొర్రెలు,మేకలు పెంపకదారులు భయాందోళనకు గురుయ్యారు.గోనెగండ్లలో 42.6ఎంఎంల వర్షపాతం నమోదయ్యింది.

- గోనెగండ్ల మండలంలో నెలకొరిగిన 200 విద్యుత్ స్థంభాలు
- గాలి వానకు కిందపడ్డ 100 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్
- నేల కొరిగిన 300 చెట్లు
-అందకారంలో 15 గ్రామాలు
-రెండు రోజులుగా అందకారంలో ప్రభుత్వ ఆసుపత్రి
-పెద్దనేలటూరులో క్రేన్ విరిగి పడ్డి బొలెరో డ్రైవర్ మృతి,మరో ఇద్దరికి గాయాలు

# రైతులకు సిరుల పంటలు కురిపించే ఉపాధి ఫలాలు...!

**గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా పండ్ల మొక్కల పెంపకానికి కసరత్తు**

**కర్నూలు - నంద్యాల జిల్లాల పరిధిలో రైతులకు అందించేందుకు సిద్ధం**

**చిన్న, సన్నకారు రైతులకు ఉపాధితో అందే ఆర్థిక వనరులు**

**16రకాల పండ్ల తోటలను సాగు చేసేందుకు అధికారులు ముందుకు**

**కొన్ని గ్రామాలలో మామిడి, దానిమ, జామ, చినీ పండ్లతో రైతుల ఆనందం**

**వర్షాకాలంలో పండ్ల తోటలు సాగు చేసుకునేందుకు రైతులు ముందుకు రావాలి**

**రైతులకు అన్ని విదాలుగా తోడ్పాటును అందిస్తాం**



**ఆత్మకూరు మే25,ప్రభాతవార్త:** దేశంలో పేదరిక నిర్మూలనతో ఎంతో మంది నిరుపేద కుటుంబాలు ఉపాధి అవకాశాలు లేక సరైన సమయంలో పనులు లేక ఆకలి కేకలతో అలమటిస్తున్న కేంద్ర ప్రభుత్వం 2005 హక్కు చట్టం క్రింద జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాని అన్ని రాష్ట్రాలకు అమలు చేసింది. ఈ నేపథ్యంలోనే గత కొన్ని సంవత్సరాల నుంచి గ్రామీణ ప్రాంతాలలో మహత్మ గాంది జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద ప్రతి సంవత్సరం 100 రోజుల పనిదినాలను కల్పించి నిరుపేద కుటుంబాలకు ఎంతో అండగా ఈ పథకం నిలచిందని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలోనే 5 ఎకరాలలోపు భూమి కలిగి ఉన్న చిన్న, సన్న కారు రైతులకు 100శాతం సబ్సీడితో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద 16రకాల పండ్ల తోటల సాగును ఏర్పాటు చేసి రైతన్నలకు సిరులు కురిపించే సంక్షేమ ఫలాలు అందడంతో రైతుల కళ్ళలో మహత్మజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద వచ్చే పండ్ల తోటల సాగుకు కర్నూలు, నంద్యాల జిల్లాల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారులు రంగం సిద్దం చేసుకున్నారు. పండ్ల తోటలతో సుస్థిర ఆస్తులను సంపాదించుకునే విదంగా రైతులకు ఈ పథకం ఎంతగానో అండగా నిలచిందని చెప్పవచ్చు. రకరకాల సబ్సీలతో 100శాతం రైతులకు ఆదాయంను అందించేందుకు నంద్యాల, కర్నూలు జిల్లాల పరిధిలో జాబ్‌కార్డు కలిగి ఉన్న రైతులకు వివిద రకాల పండ్ల మొక్కలు మామిడి, అంజీరా, చినీ, నిమ్మ, జామ, తైవాన్ జామ, సపోట, దానిమ, కొబ్బరి, చింతాను, యాపిల్ బేర్, డ్రాగన ఫ్రూట్‌తో పాటు మునగ, గుండుమల్లెలు, గులాబి పూల తోటలను సాగు చేసేందుకు అధికారులు సిద్దం చేశారు. ఆత్మకూరు క్లస్టర్ పరిధిలో దాదాపు 1300ల ఎకారలకు పండ్ల తోటలు అందించేందుకు అధికారులు రంగం సిద్దం చేశారు. ఈ పంటలను సాగు చేసిన రైతులకు 3సంవత్సరాల వరకు పంటల రకాలను బట్టి డబ్బులు వారి ఖాతాలలో ఉపాధి కూలీల ద్వారా చెల్లించడం జరుగుతుంది. ఎకరాలకు మామిడి 70 మొక్కలు, అంజిరా 310, చినీ 100, నిమ్మ 110, జామ 110, తైవాన్ జామ 444, సపోట 60, దానిమ్మ 226, కొబ్బరి 60, చింత 40, యాపిల్‌బేర్ 320, డ్రాగన్ ఫ్రూట్స్ 900, గుండు మల్లెల సాగు 400ల మొక్కలు, గులాబి 500మొక్కలు, మునగ 112 అందించి రైతులకు సాగు చేసుకునే విదంగా మహత్మగాందీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సుస్థిర ఆదాయంను కల్పించాలని ఉమ్మడి జిల్లాల ఎన్ఆర్ఈజిఎస్ అధికారులు రైతులకు అన్ని విదాలుగా సలహాలు, సూచనలు అందిస్తున్నారు. ఆసక్తి గల రైతులు ఈ అవకాశంను సద్వినియోగచేసుకుంటే బావితరాలకు మంచి ఆదాయ వనరులు న మకూరనున్న ముందుకు వెళ్లానున్నారు.









చిన్న, సన్న కారు రైతులు పండ్ల మొక్కలు కావాలంటే క్లస్టర్ పరిధిలోని పాములపాడు, ఆత్మకూరు, వెలుగోడు, కొత్తపల్లితో పాటు జూపాడుబంగ్లా, పగిడ్యాల, మిడ్తూరు మండలలో ఉపాధి హామీ కార్యాలయాలో రైతులు జాబ్‌కార్డు జిరాక్సు, ఆధార్, పొలం పాసు పస్తుకం, బ్యాంకు పుస్తకం, వన్‌బి రిజిస్టర్,

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో బిజెపి నాయకులు అన్నామలై



**మంత్రాలయం,మే 25,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై తమిళనాడు రాష్ట్ర బిజెపి నాయకులు అన్నామలై కుటుంబ సమేతంగా శనివారం మంత్రాలయం విచ్చేశారు.వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్దంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో,ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.వీరివెంట మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాసరావు,వెంకటేష్‌జోషి,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి,జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి తదితరులు ఉన్నారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలంప్రాజెక్టు,మే25,ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)శనివారంనాడు శ్రీనిధి నృత్యలయం,గుంటూరు వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహగణపతిం,మూషిక వాహన,జతిస్వరం,అఅఖిలాండేశ్వరి శవతాండవం తదితర గీతాలకు అబిజ్ఞశ్రీ,గీతిక సంజన శ్రీష,శివహర్షిత,సాహిత్య,వైష్ణవి తదితరులు నృత్యప్రదర్శన చేసారు.ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయ నృత్యం,వాయిద్య సంగీతం,భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## ఓట్ల లెక్కింపు..అభ్యర్థుల భవితకు మలుపు...

(మొదటి పేజీ తరువాయి)

**రౌండ్లను ఎలా నిర్ణయిస్తారు:-**నియోజకవర్గాల్లో పోలింగ్ కేంద్రాలను, వాటి పరిధిలో పోలైన ఓట్ల ప్రాతిపదికన ఎన్ని రౌండ్లు అవసరమో నిర్ణయం తీసుకుంటారు..ఒక్కొ రౌండుకు కనీసం 30 నిమిషాల సమయం వరకు పడుతుంది..దీనికి సంబందించి సుమూరు14-15 టేబుళ్లపై లెక్కింపు చేస్తారు..ఒకసారి మొత్తం టేబుళ్లపై ఉన్న ఈవీఎంల లెక్కింపు పూర్తయితే ఒక రౌండు పూర్తయినట్టుగా నిర్ధారిస్తారు.

**.వి వి ప్యాట్ స్లిప్పుల లెక్కింపు:-**ఓటింగ్ పట్ల విశ్వాసాన్ని మెరుగుపరచడానికి 2013లో 'ఓటర్ వెరిఫైడ్ పేపర్ ఆడిట్ ట్రైల్' (వీవీప్యాట్) సిస్టమ్‌ను ఈవీఎంలకు జోడించారు.. వీవీప్యాట్ సిస్టమ్ అభ్యర్థి పేరు, ఎన్నికల చిహ్నాన్ని కలిగి ఉన్న ప్రింటెడ్ పేపర్ స్లిప్పును రూపొందిస్తుంది..ఈవీఎంల లెక్కింపు పూర్తయిన అనంతరం వీవీప్యాట్ల సిప్పులను లెక్కిస్తారు.. నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల నెంబర్లను చీటీలపై రాసి లాటరీ తీస్తారు. ఏయే వీవీప్యాట్ సిప్పులు లెక్కించాలో లాటరీ ద్వారా నిర్ణయం తీసుకుంటారు.. ఈవీఎంల లెక్కింపులో వచ్చిన ఓట్లు వీవీప్యాట్‌ల స్లిప్పు ఓట్లను చూస్తారు.. ఏదైనావ్యత్యాసం ఉంటే మళ్లీ స్లిప్పులను రెండోసారి లెక్కపెడతారు.. ఇలా మూడుసార్లు చేస్తారు.. అప్పటికీ తేడా వస్తేస్లిప్పులలోని లెక్కనే పరిగణనలోకి వెళ్తుంది.. అయితే ఇక్కడ గమనించాల్సింది ఏమిటంటే ఈవీఎంల లెక్కింపుతోఅనధికారికంగా ఎవరికి ఎన్ని ఓట్లు వచ్చాయో అర్థమవుతుంది..కానీ వీవీప్యాట్ స్లిప్పుల లెక్కింపు పూర్తయ్యే దాకా అధికారికంగా ప్రకటించడం అనేది ఉండదు..కౌంటింగ్‌లో ఒక రౌండ్ ఫలితాలను ఈసీ అధికారికంగా ప్రకటించాలంటే కనీసం 30 నుంచి 45 నిమిషాల సమయం పడుతుంది.. రౌండు పూర్తి అయిన తర్వాత అన్ని పార్టీలు, స్వతంత్రఅభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలి.. మైక్రో అబ్జార్వర్, కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలకుల సంతకాలు చేయాల్సి ఉంటుంది.. ఆ తరువాత ఏవైనా ఈవీఎంలలోని ఓట్లను ఎన్నికల పరిశీలకుడు ఫలితాలను రికార్డులతో పరిశీలిస్తారు..దీంతో ఈవీఎంలలో వచ్చిన ఓట్లు, వీవీప్యాట్‌లలో వచ్చిన ఓట్లు సరిపోవాలి.. ఆ తరువాత ఏజెంట్లు ఎవరికి అభ్యంతరం లేదని చెప్పిన తర్వాత రిటరి ్నంగ్ అధికారి రౌండ్ ఫలితాలు అధికారికంగా ప్రకటిస్తారు.. ఈ ప్రక్రియలో ఏదైనా అభ్యంతరం ఉంటే ఓట్ల లెక్కింపు చాలా ఆలస్యం అవుతుంది..

**ఓట్ల లెక్కింపులో గురుతర బాధ్యత:-**ఒక నియోజ కవర్గంలో ఎని ్నకల నిర్వహణకు రిటర్నింగ్ అధికారి బాధ్యత వహిస్తారు.. ఇందులో ఓట్ల లెక్కింపు కూడా ఉంటుంది.. రిటరి ్నంగ్ అధికారి ప్రభుత్వ ఉద్యోగి లేదా రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి ప్రతి నియోజకవర్గానికి భారత ఎని ్నకల సంఘం చేత నామినేట్ చేయబడిన స్థానిక అధికారి అయి ఉంటారు..

**కౌంటింగ్ ఎక్కడ జరుగుతుంది:-**పార్లమెంటరీ నియోజక వర్గానికి సంబంధించి ఓట ్లను లెక్కించే ప్రాంతాన్ని రిటరి ్నంగ్ అధికారి నిర్ణయిస్తారు.. ఇక కౌంటింగ్ తేదీ, సమయం కేంద్ర ఎని ్నకల సంఘం ద్వారా నిర్ణయించడం జరుగుతుంది.. ఆదర్శవంతంగా ఒక నియోజ కవర్గానికి సంబందించిన ఓట్ల లెక్కింపును ఒకేచోట చేయాలి..ప్రాధాన్యంగా ఆ నియోజకవర్గంలోనిరిటరి ్నంగ్ అధికారి ప్రధాన కార్యాలయంలో చేయాలి.. ఇది రిటరి ్నంగ్ అధికారి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించాల్సి ఉంటుంది.. అయితే ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గంలో సరాసరి 7 అసెంబ్లీ సెగ్మెంట్‌లు ఉంటాయి..ఈపరిస్థితిలో రిటరి ్నంగ్ అధికారి ప్రత్యక్ష పర్యవేక్షణలో వివిధ అసెంబ్లీ సెగ్మెంట్‌లకు ఒకే చోట కానీ, వేరువేరు ప్రాంతాల్లో కానీ లెక్కింపు జరుగుతుంది..

**ఓట్లు లెక్కింపు ఇలా:-**

-: ఒక్కొ ఈవీఎంలలో వెయ్యి నుంచి 1200 ఓట్లు ఉంటాయి..

-: రౌండ్‌కి 14 టేబుల్స్ మీద.. అంటే 14 వేల నుంచి 15 వేల ఓట్లు తెలుస్తాయి..

-: లక్ష ఓటర్లు ఉంటే 8 నుంచి 10 రౌండ్లలో ఫలితాలు వస్తుంది..

-: రెండు లక్షలు ఉంటే 16 లేదా 20 రౌండ్లలో ఫలితం వెలువడుతుంది..

-: ఇక మూడు లక్షల ఓట్లు ఓటర్లు ఉన్న చోట 24 రౌండ్లు ఉండొచ్చు..

## ఆస్తి తగాదలో వ్యక్తి పై దాడి

**సిబెళగల్,మే25,ప్రభాతవార్త:** సిబెళగల్ మండలంలోని యనగండ్లలో ఆస్తి తగాద విషయంలో వ్యక్తి పై దాడిచేసి గాయపరిచినట్లు ఎస్ఐ తిమ్మారెడ్డి శనివారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు బాధితుడు బోయ రమేష్ నాయుడుకు బోయ రామ లింగంకు ఆస్తి విషయంలో మనస్పర్థలు ఉన్నాయన్నారు. రమేష్ నాయుడు పొలంలో ఉండగా ఆస్తి పై గొడవ కాస్త పెద్దగా కావడంతో అక్కడే ఉన్న రామలింగంతోపాటు రవికుమార్, రాంబాబులు కలిసి రమేష్ నాయుడు తలపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచగా బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిమ్మారెడ్డి తెలిపారు.

## ఆర్థికసమస్యలతో దంపతుల ఆత్మహత్య

**ప్యాపిలి మే25(ప్రభాతవార్త):** మండల పరిధిలోని జలదుర్గం గ్రామానికి చెందిన సుంకన్న(59,లక్ష్మిదేవి అనే దంపతులు అర్థిక సమస్యలతో పురుగుల మందు సేవించి కర్నూలు ప్రభుత్వాస్పుత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక శనివారం మృతి చెందారు. ఆర్థిక సమస్యలపై తల్లితండ్రులు, కుమారుని మద్య జరిగిన వాగ్వివాదాలతో మనస్థాపం చెందిన దంపతులు పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలో చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక దంపతులు ఆసుపత్రిలో మృతి చెందారు. పోస్టుమార్థం అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆర్థిక సమస్యలు, అప్పుల బాధలను తట్టుకోలేక మనస్థాపం చెంది దంపతులు నిండు ప్రాణాలను బలి చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని జలదుర్గం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఓట్లలెక్కింపులో నిభందనలు ఖచ్చితంగా పాటించండి - కలెక్టరు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కడా ఎలాంటి చిన్న పొరపాట్లకు కూడాఇ తావ్వికుండా లెక్కింపు ప్రక్రియ పూర్తి చేయాలని అదేశించారు.కౌంటింగు సిబ్బంది గానీ, ఏజెంట్లు గానీ ఇతర అదికారులు గానీ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఫోటో గుర్తింపు కార్డు కలిగి ఉండాలన్నారు. కౌంటింగు కేంద్రాల్లోకి సెల్ ఫోన్ల ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని స్పస్మటు చేశారు. ఈవియంలల్లో ఓట్లను లెక్కించడానపికి ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానిక ఒక కేంద్రం అనియోజక వర్గంలో పార్లమెంటుకు పోలైన ఓట్ల లెక్కింపు కోసం ప్రత్యేక టేబుళ్లను ఏర్నాట్లు చేస్తునట్లు కలెక్టరు వివరించారు అంతకుముందు ఓట్ల లెక్కింపు ప్రక్రియ కౌంటింగు సిబ్బంది విదుల నిబందనలు కౌంటింగు హాళ్ల పోస్టల్‌బ్యాలెట్ ఈవి యం ఓట్ల లెక్కించే విదానము టేబుల ్స ఏర్పాట్లు చెల్లని ఓట్లు చెల్లినవి గుర్తించడము వాటి న వేరు చేయడము పలితాలను నింపడానికి బోరన్డుబపై వెళ్లడించడం అవసరమైన పత్రాలను పూర్తి చేయడము తిరిగి ఈవియంలను సీల్ చేయడము స్ట్రాంగ్ రూముల్లోకి తరలించడము తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారాసిబ్బందికిశిక్షణ ఇచ్చారు.

## ఉరుములు మేరుపులు గాలి వాన భీభత్సం



**(మొదటి పేజీ తరువాయి)** కురిసిన వర్షం కంటే గ్రామాలలో ఉరుములు,మేరుపులు గాలి భీభత్సం సృష్టించింది,ఉరుములు మెరుపులతో గ్రామాలను అతలాకుతలం చేసింది.మండల వ్యాప్తంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.దీంతో మండలంలోని గ్రామాలు రెండు రోజులుగా అంధకారంలో మగ్గుతున్నాయి. గంజహళ్ళి,గోనెగండ్ల గ్రామాల మద్య ఉన్న ప్రధాన రోడ్డుపై విద్యుత్ స్థంభం నెలకొరగడంతో బస్సులు రాకపోకలను అంతరాయం ఏర్పాడింది.పుట్టపాశం హెచ్ కైరవాడి గ్రామాల దగ్గర చెట్లు,విద్యుత్ స్థంభాలు రోడ్డుకు అడ్డంగా పడటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పాడి దాదాపు గంట పాటు ట్రాఫిక్ జామ్ అయింది. పెద్దనేలటూరు,పులకుర్తి గ్రామాల మధ్య విద్యుత్ స్థంభాలు నెలకొరగడంతో రాత్రి అంత వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.గోనెగండ్ల పెద్ద అసుపత్రి ప్రాంగం నందు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నెలకొరగడంతో ఆసుపత్రిలో రెండు రోజులుగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.అలాగే పంట పోలాల్లో దాదాపు 200 వరకు విద్యుత్ స్థంభాలు నెలకొరిగాయి.ఐరన్‌బండ గ్రామంలో ఈదురు గాలులకు లలితమ్మ అనే మహిళ వ్యాపార బంకుపై చెట్టు పడింది. శుక్రవారం సాయంత్రం నుంచి దాదాపు 15 గ్రామాల విద్యుత్ సరఫరా లేక అందకారంలో మగ్గుతున్నాయి.శనివారం ఉదయం విద్యుత్ శాఖ డీఈ ఓబులేషు,ఏడీ రాఘవేంద్ర,ఏఈ సుధాకర్‌లు విద్యుత్ సబ్‌స్టేషన్ ను సందర్శించి నేలకొరిగిన విద్యుత్ స్థంభాలను పునరుద్దరించాలని విద్యుత్ కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని కింద స్థాయి ఉద్యోగులను ఆదేశించారు.



**-పెద్దనేలటూరులో గ్రీన్‌కో కంపెనీ బోలెరో డ్రైవర్ మృతి**

పెద్దనేలటూరు గ్రామంలో శుక్రవారం రాత్రి కురిసిన గాలి వాన కారణంగా గ్రీన్ కో కంపెనీలో బోలెరో డ్రైవర్‌గా పనిచేస్తున్న చంద్ర(35) అనే వ్యక్తి పై క్రేన్ విరిగి పడటంతో మృతి.

## 28న యాగంటి ఆలయ భూముల కౌలు వేలం




**బనగానపల్లె, మే25, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని సుప్రసిద్ధ శైవక్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయానికి చెందిన భూములకు ఈనెల 28వ తేదిన కౌలు వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో బి.చంద్రశేఖర్‌రెడ్డి మరియు ఆలయ పాలక మండలి చైర్మన్ తోట బుచ్చిరెడ్డిలు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ ఈనెల 28వ తేదిన మంగళవారం ఉదయం 10గంటలకు దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో మూడు సంవత్సరాలకు అనగా 2024-2025 నుండి 2026-2027 సంవత్సరానికి మునుగుత్త కౌలు వేలం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. సాదుకొట్టం గ్రామంలోని శ్రీరాముల వారి దేవస్థాన ఆవరణం నందు బహిరంగ వేలం జరుగుతుందని, దేవాదాయశాఖ నిబంధనల మేరకు కౌలు వేలం జరుగుతుందని వారు తెలిపారు. ఔత్సాహికులైన రైతులు ఈ వేలం కార్యక్రమంలో పాల్గొనాలని ఈవో మరియు ఆలయ చైర్మన్ తెలిపారు.

## బాధిత కుటుంబసభ్యులను పరామర్శించిన పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి, మే25, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణానికి చెందిన వైకాపా నాయకులు గోపాల్‌రెడ్డి చిన్నకోడలు శ్రీలేఖ అనారోగ్యానికి గురై కర్నూలులో మొదట చికిత్స పొందారు. వైద్యుల సలహా మేరకు హైదరాబాద్‌లోని అపోలో వైద్యశాలకు కుటుంబసభ్యులు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శ్రీలేఖ (24) కోలుకోలేక శనివారం మృతిచెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి హుటాహుటీన వెల్దుర్తికి చేరుకొని మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డితో కలిసి గోపాల్‌రెడ్డి ఇంటికి చేరుకున్నారు. శ్రీలేఖ మృతదేహాంపై ఎమ్మెల్యే శ్రీదేవి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గోపాల్‌రెడ్డిని, శ్రీలేఖ భర్త జనార్ధన్‌రెడ్డిని, కుటుంబసభ్యులను ఎమ్మెల్యే శ్రీదేవి పరామర్శించి ధైర్యం చెప్పారు. చిన్నవయస్సులోనే ఇలా చనిపోవడం బాధాకరమని ఆమె ఆవేదన చెందారు. అనంతరం కుటుంబసభ్యులు, శ్రేయోభిలాషుల అశ్రునయనాల నడుమ శ్రీలేఖ అంత్యక్రియలు చేశారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామపెద్దలు పలువురు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ చేసిన ఉపాధ్యాయిని



**బనగానపల్లె, మే25, ప్రభాతవార్త:** బనగానపల్లె శాఖ గ్రంథాలయానికి బనగానపల్లె పట్టణానికి చెందిన ఉపాధ్యాయిని డి.రాజేశ్వరి రూ.3500ల విలువ గల పుస్తకాలను వితరణ చేసినట్లు గ్రంథాలయాధికారి జలాల్ బషీర్ అహమ్మద్ శనివారం తెలిపారు. ఎంఏ తెలుగు లిటరేచర్ పుస్తకాలు మరియు ఏపీపీఎస్ఈ గ్రూప్-2కు ఉపయోగపడే పుస్తకాలను ఉపాధ్యాయిని రాజేశ్వరి అందజేసినట్లు తెలిపారు. వితరణ చేసిన పుస్తకాలు పలువురు నిరుద్యోగులకు ఉపయోగపడతాయని వాటిని అవసరమైన వారు ఉపయోగించుకోవాలని కోరుతూ పుస్తక వితరణ చేసిన ఉపాధ్యాయినికి గ్రంథాలయం తరుపున గ్రంథాలయాధికారి బషీర్ అహమ్మద్ కృతజ్ఞతలు తెలిపారు.

## టీడీపీ కార్యకర్తను పరామర్శించిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్, మే25, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని శివనందినగర్ కాలనీకి చెందిన టీడీపీ కార్యకర్త సద్దాం హుస్సేన్ గత కొంత కాలంగా అనారోగ్యానికి గురై ఆసుపత్రి నందు చికిత్స చేయించుకుని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి శనివారం సాయంకాలం సద్దాం హుస్సేన్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. అనంతరం వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. బీసీ రాజారెడ్డి వెంట టిప్‌టాప్ కలాం తదితరులు ఉన్నారు.

## సర్టిఫికెట్లు ఇవ్వరా....

**నంద్యాల విద్య, మే 25, ప్రభాతవార్త:** జిల్లాలోని 10వ తరగతి ఫలితాలు వచ్చి చాలరోజులైంది తిరిగి సప్లమెంటరీ పరీక్షలు కూడ ప్రారంభమయ్యాయి. పదవతరగతి పాస్ అయిన విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్లు కొన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఇవ్వకుండా సతాయిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు అరోపిస్తున్నారు. ఇందులో జిల్లా కేంద్రానికి కూత వేటుదూరంలో ఉన్న నంద్యాల మండలం చాబోలు హైస్కూల్‌లో టిసి, స్టడి, కండక్ట్ సర్టిఫికెట్లు ఇప్పటి వరకు ఇవ్వడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత మండల విద్యాశాఖాధికారికి, జిల్లా విద్యాశాఖాధికారికి తెలిపినప్పటికి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి స్పందన లేదని ఆరోపిస్తున్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం అడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరును కోరుతున్నారు. పదవతరగతి పాస్‌అయిన విద్యార్థులకు స్కూల్‌లో ఇవ్వాల్సిన స్టడి, టిసి, కండక్టు సర్టిఫికెట్లను ఇవ్వకపోవడం విచారకరం. జిల్లాలోని అన్ని జిల్లా పరిషత్ ప్రభుత్వ, ప్రైవేట్, మోడల్ స్కూల్, కెజిబివి పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు వారికి సంబంధించిన రికార్డులను వెంటనే ఇప్పించాల్సిందిగా అధికారులను కోరుతున్నారు. ఈవిషయంపై జిల్లా కలెక్టరు ప్రత్యేక దృష్టిపెట్టి సంబంధిత అధికారులకు వెంటనే అదేశాలు జారీచేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ సేవ



**శ్రీశైలంప్రాజెక్టు, మే25, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం మూలనక్షత్రాన్ని పురస్కరించుకోని శుక్రవారం నాడు శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## ఆర్ఎస్ నర్సింగ్ కాలేజ్ ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**ఆదోని రూరల్, మే 25, ప్రభాతవార్త :** ఆర్ఎస్ నర్సింగ్ కాలేజీ ఆద్వర్యంలో శనివారం స్థానిక ఆర్ట్స్ కళాశాల ఆవరణం ముందు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు ఆ కళాశాల డైరెక్టర్ శివరాముడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని సేవల కన్నా వైద్య సేవ చాలా గొప్పదన్నారు. ఆర్ఎస్ నర్సింగ్ మరియు పారా మెడికల్ కాలేజ్ ఆద్వర్యంలో ప్రతి నెల ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో అన్ని టెస్టులు ఉచితంగానే నిర్వహిస్తామని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ కాలేజీలో జిఎన్ఎం(జనరల్ నర్సింగ్), డిఎంఎల్‌టి (డిప్లమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్), డిఎంపిహెచ్ఏ (డిప్లమా ఇన్ మల్టి పర్పస్ హెల్త్ అసిస్టెంట్ కోర్సులు ఉన్నాయని ఇందులో ప్రభుత్వ ఉచిత సీట్లకు ముందుగానే రిజర్వేషన్ చేసుకున్న వారికి ఇస్తామని తెలిపారు. దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే అవసరం లేకుండ మన ఆదోనిలో ఈ కోర్సులు అందుబాటులో ఉన్నాయని కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నరేష్ ఆచారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు, సిబ్బంది హేమంత్, ప్రసన్న, ఆనంద్, శివప్రియ, కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు: సిఐ ప్రసాద్

:-కౌంటింగ్ నేపథ్యంలో పలుచోట్ల అవగాహన..



**కోసిగి, మే 25, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికలు 2024 కౌంటింగ్ నేపథ్యంలో ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినమైన చర్యలు ఉంటాయని కోసిగి సిఐ ప్రసాద్ హెచ్చరించారు.. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కోసిగి సిఐ ప్రసాద్ శనివారం గ్రామంలో మాక్ డ్రిల్ నిర్వహించారు.. ఇందులో భాగంగా శనివారం ఉదయం స్థానిక బస్టాండ్‌లో శాంతి భద్రతలపై అవగాహన సదస్సును నిర్వహించారు.. ఈ సందర్భంగా సీఐ ప్రసాద్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా అల్లర్లు గొడవలు సృష్టిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.. ముఖ్యంగా రాజకీయ పార్టీ అభ్యర్థులు ఎవరు గెలిచినా ఓడినా, సమన్వయంతో వ్యవహరించాలని, సెక్షన్ 144, సి.ఆర్.పి.సి, 30 ఏపి పోలీసు యాక్టు అమలులో ఉన్నాయని తెలిపారు.. అంతేకాక రెచ్చగొట్టే విధంగా ఎటువంటివ్యాఖ్యలు చేయరాదని, ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించుకోవడానికి అనుమతి లేదన్నారు. ఎన్నికల కౌంటింగ్‌ప్రక్రియ సజావుగా జరిగే విధంగా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా మెలగాలన్నారు.. ఎవరైనా ప్రజాశాంతికి భంగం కలిగించినా, ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఘర్షణలకు పాల్పడినా అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలుతీసుకుంటామని, రౌడీషీటర్లు కూడా తెరవడం జరుగుతుందని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సతీష్‌కుమార్, వివిధ స్టేషన్‌ల పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## మొక్కలు నాటుదం...పర్యావరణాన్ని రక్షిద్దాం...



**నందవరం, మే 25, ప్రభాతవార్త:** ప్రతిఒక్కరు తమ ఇంటి ముందు మొక్కలు నాటుకుందామని దీని ద్వారా ప్రకృతిలో పర్యావరణాన్ని రక్షిద్దామని మాచాపురం మాజీ సర్పంచ్ ఖాసిం వలి పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని మాచాపురం గ్రామంలో సుమారు 500 మొక్కలను ప్రతి ఇంటి ముందు నాటే కార్యక్రమాని చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల పరా యవరణానికి కలుగే ప్రయోజనాలు అందరికి తెలిసిందే జీవరాశి నివసించే పర్యావరణ సముతుల్యతను కాపాడేందుకు చెట్లు కార్బడైయాక్సైడ్‌ను పీల్చుకొని మానవాళికి అక్సిజన్‌ను అందజేస్తాయి. పర్యావరణం అంటే అర్థం భూమి, నీరు, గాలి, చెట్లు, జీవజంతు జాతుల రూపంలో మనచుట్టు ఉన్నది ప్రకృతి. ఇది మానవ మనుగడకు అభివృద్ధి అత్యంత అవశ్యకం. మనమహార్షలు పర్యావరణాన్ని రెండురకాలుగా అభివర్ణించారు. మన చుట్టు భాహ్యపర్యావరణం, అంతర్గత పర్యావరణ. హానికరణమైన వాయువులను కూడ పీల్చుకొని మనకు ప్రాణవాయువులను పీల్చుకోవడానికి అందించేది చెట్లే అన్నారు. ఎక్కువ చెట్లను నాటడం అంటే స్వచ్ఛమైన గాలికి మనం స్వచ్ఛత పలకడమే అన్నారు. గ్రామాల్లో చెట్లు నరికివేయడం వల్ల ఈపర్యావరణానికి నష్టం వాటిల్లుతుంది. అందుకు ప్రతిఒక్కరి ఇంటి ముందు పంట పొలాల మధ్యలో చెట్లను పెంచడం వల్ల ప్రకృతిలో వైఫరిత్యాలను తొలగింపచేసి అహ్లాదకరమైన ఆరోగ్యాన్ని సంపాదించడమే చెట్ల నాటడం వల్ల వచ్చే ముఖ్య బహుమతి అన్నారు. ఈకార్యక్రమంలో పెద్ద వలి, మాబు వుశేన్, తేజేశ్వర్‌నాయుడు, వెంకటరాముడు, దేవసహాయం, చిన్న తిమ్మయ్య, శ్రీనివాసులు, కనకన్న, రహిమాన్, మద్దిలేటి, ఉశేన్‌బాష, కోటీ, ఖాసిం, శ్రీనివాసులు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు చట్టాల గురించి తెలుసుకోవాలి

– పిల్లలను అపహరిస్తే కఠిన చర్యలు ; న్యాయమూర్తి సాయిశ్రీవల్లి

**ఆదోనిలీగల్, మే25, ప్రభాతవార్త;** పిల్లలను అపహరిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆదోని సెకండ్ అడిషనల్ న్యాయమూర్తి సాయిశ్రీవల్లి హెచ్చరించారు. అంతర్జాతీయ పిల్లల అపహరణ దినోత్సవం పురస్కరించుకుని శనివారం పట్టణంలోని బోయగేరిలో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెకండ్ అడిషనల్ న్యాయమూర్తి సాయిశ్రీవల్లి, ఆదోని వన్‌టౌన్ సీఐ తేజమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ పిల్లలకు మంచి విద్యాబుద్ధులు, నడవడిక నేర్పించాలన్నారు. పిల్లలను బాగా చదివించి ఉన్నత ఉద్యోగాలు సాధించేలా ప్రోత్సహించాలన్నారు. ప్రతిఒక్కరూ చట్టాల గురించి, హక్కుల గురించి తెలుసుకోవాలన్నారు. పిల్లలను అపహరణ చేఇ డబ్బులు డిమాండ్ చేసేవారు కూడా ఉన్నారని, కొంతమంది భిక్షాటన చేయించి సొమ్ము చేసుకునే వారు కూడా ఉన్నారని, అలాంటి వారిపై నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తేజమూర్తి తెలిపారు. సీనియర్ న్యాయవాది లోకేష్‌కుమార్ మాట్లాడుతూ మండల సేవా సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే ఉచిత న్యాయసేవలు ఉపయోగించుకోవాలని కోరారు. పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో జూనియర్ న్యాయవాదులు హుసేనిసాని, కళ్యాణ్‌రెడ్డి, శ్రీధర్‌సింగ్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.




## ఎడ్ల బలప్రదర్శన ప్రారంభించిన దేశం తిరుపంరెడ్డి



**వెలుగోడు, మే 25, ప్రభాతవార్త:** హజరత్ శ్రీమతి రోకియా బీబీ దర్గా ఉరుసు సంధర్భంగా నిర్వవహించిన ఎడ్ల బలప్రదర్శన పోటీలను వైసిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి దేశం తిరుపంరెడ్డి ప్రారంభించారు. శనివారం శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం ఎదురుగా పంప్‌హౌస్ వద్ద జరిగిన ఈ పోటీలలో తొమ్మిది జతల భృషభాలు వచ్చాయి. పోటీలో విజేతలుగా నిలిచిన మొదటి జట్టుకు రూ.40 వేలు దాత బచ్చ బాస్కర్‌రావు, రెండవ బహుమతి రూ.30వేలు దాత చాగంటి నాగేశ్వరరావు, మూడవ బహమతి రూ.20వేలు దాత గుం డ్రెడ్డి రాఘువరెడ్డి, నాలుగవ బహుమతి రూ.15 వేలు దాత యం.పి.పి.రమేష్, అయిదవ బహుమతి రూ.10 వేలు దాత జడ్పీటిసి శ్రీమతి అమీరున్‌బీ, విజేతలకు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి.లాలం రమేష్, సర్పంచ్ వేల్పుల జయపాల్, అంబాల ప్రభాకర్‌రెడ్డి, రాంమోహన్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, టైలర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేర చరిత్ర కలిగిన వారిపై నిఘా -సి.ఐ.



**నందికొట్కూరు, మే 25, ప్రభాతవార్త:** రౌడీషీటర్లు, నేర చరిత్ర కలిగిన వారిపై ప్రత్యేక నిఘా పెట్టడం జరిగిందని రూరల్ సి.ఐ. విజయబాస్కర్ తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, డి.యస్పీ. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సర్కిల్ పరిధిలోని దామగట్ల గ్రామంలో పోలీసు కవాతు నిర్వహించారు. అనంతరం సి.ఐ. గ్రామస్తులతో మాట్లడుతు ఎన్నికల కోడ్ అమలులో ఉందని అలాగే 144 సెక్షన్ అమలులో ఉందని ఊరిలో ఎటువంటి అల్లర్లు జరిగిన చర్యలు తీవ్రంగా ఉంటాయని, జిల్లా అంతట 30 పోలీసు యాక్ట్ అమలులో ఉందని ఆయన హెచ్చరించారు. గెలిచిన వారు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు, బాణాసంచా కాల్చడానికి అనుమతులు లేవని కావున ఎవరు నిభంధనలు అతిక్రమించరాదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మిడుతూరు ఎస్సై జగన్‌మోహన్, పోలీసులు పాల్గొన్నారు.

## విజ్ఞానపు గని మన గ్రంథాలయము - గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ



**పగిడ్యాల, మే 25, ప్రభాతవార్త :** విజ్ఞానపు గని మన గ్రంథాలయమనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో శనివారం వేసవి విజ్ఞాన శిబిరమునిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ గ్రంథాలయం విజ్ఞానపు గని అని ఎన్నిపుస్తకాలు చదవాలనీ అనీ అందుబాట్లో ఉన్నాయనీ, వాటిని చదివి విజ్ఞానం పెంచుకోవాలనీ విద్యార్థులకు గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ సూచించారు. విద్యార్థులకు ఇంగ్లీషుగ్రామరు ఆర్టికల్స్, ఎ, ఎన్ ,ది గురించి బి.మల్లేశ్వరావు వివరించారు. పంచతంత్ర కథలలోని " పిల్లికి పెత్తనం "అనే కథను విద్యార్థుల చేత చదివించి బావం గ్రంథాలయ అధికారిణి వివరించారు. విద్యార్థులకు బిస్కెట్లు, చాక్లెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో 20మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పగిడ్యాల మండలంలో దివ్యాంగులను గుర్తించేందుకు సర్వే - ప్రత్యేక ఉపాధ్యాయుడు రామకృష్ణయ్య



**పగిడ్యాల, మే 25, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలోని వివిధ గ్రామాలలో దివ్యాంగులను గుర్తించేందుకు సర్వే నిర్వహిస్తున్నట్లు ప్రత్యేక ఉపాధ్యాయులు పి.రామకృష్ణయ్య, జి.అరుణకుమారి (ఐఈఆర్‌టిలు) అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ పగిడ్యాల మండలంలోని వివిధగ్రామాలలలో 25రోజుల నుండి సర్వేచేస్తున్నామన్నారు. ఈ సర్వేలోవివిధరకాలు దివ్యాంగులను 12మందిని గుర్తించామనీ ఇంకా సర్వే కార్యక్రమంలో జూన్ నెల 8వతేదీ వరకు జరుగుతుందన్నారు. 0నుండి 18సంవత్సరాలవయసు గల దివ్యాంగులను గుర్తిస్తున్నాము కావున ఎవరైనా ఈలాంటి పిల్లలు వుంటే తమ దృష్టికి తీసుకొస్తే వారి వయసును బట్టి స్కూల్ నందు వారిని జాయిన చేసి మన భవిత స్కూల్ నందు అలాంటి పిల్లలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నడవలేని వారికి కూడా ఫిజియో థెరపీ ఇవ్వడం జరుగుతుందనీ ఐఈఆర్‌టిలు పి.రామకృష్ణ, జి.అరుణకుమారి తెలిపారు.

## శిక్షణ పొందిన కార్యకర్తలందరు తమ కార్యక్షేత్రంలో శ్రద్దగా పనిచేయాలి



కర్నూలు విద్య, మే 25, ప్రభాతవార్త: శిక్షణ పొందిన కార్యకర్తలందరు తమ కార్యక్షేత్రంలో శ్రద్ధగా పనిచేయాలని విశ్వహిందూ పరిషత్ క్షేత్ర సంఘటనా మహామంత్రి గుమ్మళ్ళ సత్యం పేర్కొన్నారు. శనివారం రవీంద్ర విద్యాసంస్థల అధినేత పుల్లయ్య సహకారంతో శ్రీలక్ష్మీజగన్నాథ గట్టు మార్గంలో ఉన్న రిడ్జ్ పాఠశల నందు విశ్వహిందూ పరిషత్ కార్యకర్తల భాగ్యనగర్ క్షేత్ర శిబిరంల నుండి 100 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా గుమ్మళ్ళ సత్యం, విశ్వహిందూ పరిషత్ సహ సంఘటన మంత్రి వినాయక రావ్, సంయుక్త మహామంత్రి స్థాణుమాలన్, కేంద్రీయ సంయుక్త మహామంత్రి కోటేశ్వరశర్మ కేంద్రీయ కార్యకారిణి సదస్యులు వై రాఘవులు, ప్రాంత సహకార్యదర్శి ప్రాణేష్ తదితరులు వివిధ అంశాల్లో మార్గదర్శనం చేశారు. 9 రోజులు ఎంతో శ్రద్ధతో, ఏకాగ్రతతో శిక్షణకు వచ్చిన వారందరు అన్ని విషయాలు క్షుణ్ణంగా నేర్చుకున్నారని నేర్చుకున్న విషయాలపై పరీక్ష నిర్వహించగా అందరు మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యారని తెలియజేశారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ ఉదయం దీక్షాంతర సమారోప్ నిర్వహించబడుతుందని ఉదయాన్నే 6.30 గంటల నుంచి 7.30 గంటల వరకు గణపతి నవగ్రహ మన్యు సూక్తహోమాలు నిర్వహించి శిక్షార్థులందరికి కంకణబంధం చేయించి వారితో సంస్థ పట్ల పూర్తి నిబద్ధతతో సంస్త విస్తరణపై పూర్తి అవగాహనతో ఏటువంటి ఈర్ష్యా ద్వేష అసూయలను ప్రదర్శించకుండా అందరిని కలుపుకొనిపోతూ దైవం ఇచ్చిన కార్యాన్ని నేరవేరుస్తామన్నారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ, క్షేత్ర గోరక్షా ప్రముఖ్ యాదగిరిరావు, శ్రీనివాసరెడ్డి, ట్రస్ట్ సభ్యులు రామారావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నరసింహమూర్తి, కార్యదర్శి రాజేశ్వరీరెడ్డి, గురుమూర్తి, సందడి మహేశ్వర్, ప్రతాప్‌రెడ్డి, అంకాలయ్య, జిల్లా కార్యదర్శి మాళిగి భానుప్రకాష్, గిరిబాబు, గోవిందరాజులు, ఈపూరి నాగరాజు, అయోధ్య శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య



**ఆదోనిలీగల్, మే25, ప్రభాతవార్త;** ఆదోని-ఇస్వీ రైల్వేస్టేషన్‌ల మధ్య కి.మీ. నం.498/25-23 వద్ద అప్‌లైన్ ట్రాక్ మధ్యలో 11013 ట్రైన్ కింద ఓ యువకుడు పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం చోటు చేసుకుంది. ఆదోని పట్టణానికి చెందిన శెట్టిబలిజ హరిప్రసాద్(30)గా పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ప్రొటెక్షన్ హెడ్‌కానిస్టేబుల్ సాయి సర్వేశ్వరరావు తెలిపారు.

## ఎట్టకేలకు దేవాలయాల మాన్యం వేలం పాటలు పూర్తి



**మిడుతూరు, మే25, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మిడుతూరులో వెలిసిన శ్రీ లక్ష్మిచెన్నకేశవస్వామి, శ్రీ రామేశ్వరస్వామి దేవాలయ మాన్యం వేలం పాటలు ఈఓ వెంకటరమణ ఆధ్వర్యంలో పూర్తి అయ్యాయి. శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామికి 115 ఎకరాల మాన్యం ఉండగా ఒక యేడాదికి గానూ రూ.9.34 లక్షలు, శ్రీ రామేశ్వరస్వామి ఆలయానికి 51 ఎకరాల మాన్యం ఉండగా రూ.2.81 లక్షలు ఒక సంవత్సరానికిగానూ ఆదాయం గుత్తల రూపంలో సమకూరింది. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ ఆర్జేడి కార్యాలయం మార్పు

**నంద్యాల విద్య, మే 25, ప్రభాతవార్త:** రాయలసీమ 8 జిల్లాలకు సంబంధించి రీజినల్ జాయింట్ డైరెక్టరు అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కడప కార్యాలయాన్ని మరోచోటికి తరలిస్తు ఆర్జేడి వై రాఘవరెడ్డి ఉత్తర్వులు ఆర్సినం.2037/ఏ1 2021 మేరకు శనివారం ఉత్తర్వులు జారీచేశారు. కడప కోటిరెడ్డి సర్కిల్‌లో ఉన్న కార్యాలయాన్ని సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ కార్యాలయంలోకి మార్పుచేశారు. కడప ఎన్‌జిఓ కాలనీలో ఉన్న వార్డు సచివాలయం కాపౌండ్ వెనుక ఉన్న ఉరిమి సావిత్రమ్మ అసుపత్రి వెనుకభాగంలో ఉన్న కార్యాలయానికి మార్పుచేశారు. ఈనెల 27 నుంచి ఆ కార్యాలయంలో విధులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. 8 జిల్లాల పరిధిలో ఉన్న జిల్లా విద్యాశాఖాధికారులు, డిప్యూటి విద్యాశాఖాధికారులు, అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్లు, డైట్ కళాశాల ప్రిన్సిపాళ్ళు, ఎంఈఓలు, ప్రభుత్వ జిల్లా పరిషత్ హెచ్ఎంలు, మోడల్‌స్కూల్ హెచ్ఎంలు, కెజిబివి పాఠశాల నిర్వాహకులు, ప్రభుత్వ ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్ కరస్పాండెంట్‌లు అందరు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు. నూతన కార్యాలయంలో సోమవారం నుండి అందరు అధికారులు విధులు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఎస్ఎస్‌సి మార్కుల మెమోలో తప్పులుంటే సరిదిద్దే రాష్ట్ర స్థాయి అధికారులు వీరే



**నంద్యాల విద్య, మే 25, ప్రభాతవార్త :** ఇటీవల పదవతరగతి పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి. ప్రస్తుతం సప్లమెంటరీ పరీక్షలు నడుస్తున్నాయి. మార్చి 2024లో జరిగిన ఫలితాలు ఏప్రిల్ 22న విడుదల అయ్యాయి. వీరందరికి 10వ తరగతి మార్కుల మెమోలను అయా పాఠశాలలకు పంపారు. అయితే 10వ తరగతి మార్కుల మెమోల్లో ఏమైనా తప్పులుంటి అయా జిల్లాలకు అధికారులను రాష్ట పరీక్షల డైరెక్టరు దేవేందర్‌రెడ్డి నియమిస్తు ఉత్తర్వులు జారీచేశారు. కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాలకు వై సులోచన అధికారిని నియమించారు. విశాఖపట్నం, అల్లూరు సీతారామరాజు జిల్లా, అనకాపల్లి, కృష్ణ, ఎన్‌టిఆర్ జిల్లాలకు బివిఎస్ శ్రీనివాసరావును నియమించారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల, అన్నమయ్య, వైఎస్సార్ జిల్లాలకు జి శ్రీనివాసులు నియమించారు. శ్రీకాకుళంకు రామారావును నియమించారు. కాకినాడ, కోనసీమ డా.బిఆర్ అంబేద్కర్, ఈస్ట్‌గోదావరి, ప్రకాశం జిల్లాలకు జి మాణిక్యంబను నియమించారు. విజయనగరం, పార్వతీపురం మన్యం, వెస్ట్‌గోదావరి, ఏలూరు జిల్లాలకు కె విజయకుమారిని, ఎపీ ఎస్ఆర్ నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు కె సరోజదేవిని నియమిస్తు దేవేందర్‌రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు మార్కుల మెమోలో తప్పులుంటే స్కూల్ రికార్డుకు సంబంధించిన కాపీనీ నామినల్ రోల్స్‌ను అయా పాఠశాలల హెచ్ఎంల ద్వారా అయా జిల్లాల ప్రతినిధులకు 10వతేది జూన్‌లోపల పంపితే మార్పులకు అవకాశాలు చేస్తామని ఆయన అదేశించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని సూచించారు.

## ఇంటర్ పరీక్షల్లో ఇద్దరు డీబార్



**నంద్యాల విద్య, మే 25, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఇంటరీ మ్డియట్ రెండోవరోజు పరీక్షలు జరిగాయి. మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఇద్దరు విద్యార్థులు మాస్‌కాపీయింగ్‌కు పాల్పడగా డీబార్‌చేసినట్లు ఆర్ఐఓ ఎస్‌విఎస్ గురువయ్యశెట్టి తెలిపారు. గవర్నమెంటు ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఇద్దరు విద్యార్థులను డీబార్ చేశారు. ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డు సప్లమెంటరీ పరీక్షల్లో మొదటి సంవత్సరం విద్యార్థులు 9,288 మంది పరీక్షకు ధరఖాస్తు చేసుకోగా 8,978 మంది పరీక్షకు హాజరయ్యారు. 315 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. సాయంత్రం రెండవ సంవత్సరం ఇంటర్ పరీక్షల్లో 906 మంది పరీక్షకు ధరఖాస్తు చేసుకోగా 830 మంది పరీక్షకు హాజరయ్యారు. 76 మంది గైర్హాజరయ్యారు. నంద్యాల జిల్లాలో 4,764 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 4,565 మంది పరీక్షకు హాజరయ్యారు. 11 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షలను స్క్వాడ్ సిబ్బంది, అధికారులు, అకస్మీక తనిఖీలు చేపట్టారు. సిసి కెమెరాల ద్వారా పరీక్షలను పకడ్బందిగా నిర్వహించినట్లు ఆర్ఐఓ తెలిపారు.

## వార్తకు స్పందన.. సచివాలయ అధికారులకు షోకాజ్ నోటీసులు

**ఆదోని రూరల్, మే 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నాగలాపురం సచివాలయంలో సిబ్బంది విధులకు సమయపాలన పాటించకపోవడంతో ఆ సచివాలయ సిబ్బందిపై 'అంతా వాళ్ల ఇష్టం'అనే శీర్షిక గురువారం వార్త దినపత్రికలో ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే. వార్త కథనానికి స్పందించిన ఇంచార్జ్ ఎంపిడిఓ శేఖర్ సచివాలయ పంచాయతీ కార్యదర్శి పెద్దయ్య,వెల్ఫేర్ అసిస్టెంట్ మల్లికార్జునలకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగింది.


ఆ సచివాలయంలో.. అంతా వాళ్ల ఇష్టం..!
- అధికారులు వచ్చినప్పుడే ప్రజలు పనులు చేయించుకోవాలి
- ప్రజలకు అత్యవసరమైతే అధికారుల దగ్గరకు వెళ్లాలి..
- ఇక్కడ సీను అంతా రివర్స్..

ఆదోని,మే 22,ప్రభాతవార్త

# కలుషితము అవుతున్న కుందూ...

# నీరంతా విషపూరితం ?

- ఒక పక్క ఓ ప్యాక్టరీ, విషం, మరోక పక్క డంప్‌యాడు వ్యర్థాలు
- 1500లారీల డంప్ యాడు వ్యర్థాలు?
- విషపూరితము కావడముతో మృతి చెందితున్న చేపలు
- బారీ వర్షాలు కురిస్తే కుందూ మొత్తం విషపూరితమే?
- భయాందోలనలో కుందూ పరివాక ప్రాంతా ప్రజలు







**నంద్యా, మే 25,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల, కడప ప్రజల సాగు తాగు నీటికి జీవనాదారమైన కుందూ నది నేడు డంప్‌యాడ్ కుప్పల వల్ల కలుషితము కావడముతో నీరంతా అవుతుందని విషపూరితముగా మారుతోందని ఇక్కడి జనము భయాందోళన చెందుతున్నారు. వివరాలోకి వెళ్లితే నంద్యాల పట్టణంలోని వ్యర్థాలన్నీ కుందూ పరిసర ప్రాంతాల్లో మూడు చోట్ల నిల్వ చేస్తున్నారు.మున్సుపాల్లికి చెందిన వ్యర్థాలను దూర ప్రాంతములో చేరవేయడానికి ఒక కాంట్రాక్టరు మున్సుపాల్టి అప్పగించింది,అయితే ఈ కాంట్రాక్టరు వాటిని డంప్‌యాడులో చేరవేయకుండా ఏకంగా కుందూ నది అనుకుని ఉన్న బయలు ప్రదేశములో మూడు చోట్ల వాటిని వదలి వేస్తున్నారు. అసలే ఇక్కడున్న ఓ ప్యాక్టరీ పుణ్యమాని కుందూ నదిలోని నీటి కనీసము అవసరాలకు వాడుకోవాలన్నా భయపడుతున్న తరుణంలో మున్సుపాల్టి కాంట్రాక్టరు పుణ్యామా అంటు డంప్‌యాడులోని వివిధ రకాల వ్యర్థాలను కూడా కుందులో కలుతున్నారే వాదనలు ఉన్నాయి. ఇప్పుడు ఒకే వర్షాలు వస్తే ఈ డంప్ యాడు వ్యర్థాలు మొత్తం కుందులో కలుస్తాయని అంటున్నారు. ప్రస్తుతము అరకొరగా పారుతున్న కుందూ కులుషితము కావడముతో అందులో ఉన్న చేపలు మొతం మృత్యువాతన పడ్డాయి.ఈ కాంట్రాక్టరు అంటే ఇక్కడున్న అదికారులకు ఎందుకో అంత ప్రేమ అర్థము కావడములేదు. ప్రజల ప్రాణాతో చెలగాటము అడుతున్నాడని ఎంతో మంది విమర్శలు గుప్పిస్తున్న అదికారుల ఏ మాత్రము పట్టించుకోవడము లేదు. డంప్‌యాడు వ్యర్థాలను తరలించడానికి అతనికి బిల్లులు కూడా ఎలాంటి అటంకము లేకుండా యాదావిదా ఇస్తునా నరనే సమాచారముఈ వ్యర్థాల వల్ల ప్రజలు కలిషిత నీరు తాగి అనారోగ్యము పాలు కాక తప్పదు ఓట్ల కోసం ఎంతో ప్రాకులాడే నాయకులు ఈ కుందూలో జరుగుతున్న తంతు ఎందుకు అర్థము కావడములేదని జనము అంటున్నారు. మున్సుపాల్టిలో ఉన్న చెత్త చెదారము అలాగే ఇక్కడున్న ప్రదాన అసుపత్రుల్లో ఉన్న వ్యర్థాలు కూడా ఈ డంప్ యాడు చేరవేస్తారు.అక్కడ అదికము కావడముతో వాటిని కుందూలో చేరవేస్తున్నారు. ఇలా వ్యర్థాలతో కుందూ పూర్తిగా విషపూరితము అవుతుందని రాబోవు కాలంలో రెండు జిల్లాల్లోని రైతుల పొలాలోకి ఈనీరు చేరితే పొలాల్లో వేసిన పంటులు కూడ పూర్తిగా ఎండి పోతాయని అంటున్నారు. వర్షాలు అనుకూలించే లోపు అక్కడున్న వ్యర్థాలను తరలించి ప్రజల ప్రాణాలను కాపాడాలని జనం కోరుతున్నారు.

## ఘనంగా పాండురంగస్వామి రథోత్సవము



**కోవెలకుంట్ల, మే 25,ప్రభాతవార్త :** పట్టణంలో వెలసిన పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాల్లో బాగంగా శనివారము రథోత్సవ కార్యక్రమము నిర్వహించారు. ఈ రథోత్సవము స్థానిక పాండురంగ స్వామి అలయం నుండి గాంధీ సెంటరు వరకు సాగింది, ఈ రథోత్సవము వేడుకలకు వివిధ గ్రామాలనుండి బారీగా జనము తరలి వచ్చారు. ముఖ్యంగా పట్టణానిక సంబందించిన నివాసులు దేశ ,విదేశాల్లో ఉన్నవారంత తరలి రావడము జరిగింది. ఈ రథోత్సవ వేడుకల్లో యనఅర్ఐలు పాల్గొన్నారు. రథోత్సవము చూడటానికి జనము తండోప తండాఇలు తరలి రావడము జరిగింది, గాందీసెంటరులో రథన్ని అపారు. ఈరథోత్సవ వేడుకల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా సిఐ జయచంద్రి నేతృత్వంలో సిర్కిల్ పరిదిలోని యస్ఐలు బందోబస్తు నిర్వహించారు.

## ఇసుక టిప్పర్లు జేసిబిలు పట్టివేత



**నందికొట్కూరు,మే 25,ప్రభాతవార్త:** శాతనకోట గ్రామ సమీపంలోని తుంగభద్ర నది తీరాన పోలీసులు మెరుపు దాడులు చేసి ఇసుకతో ఉన్న రెండు టిప్పర్లు, ఒక జేసిబిని స్వాధీనం చేసుకొని 5మంది వ్యక్తులను అరెస్టు చేసినట్లుగా రూరల్ సి.ఐ. విజయబాస్కర్ తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, ఆత్మకూరు డి.యస్పీ. శ్రీనివాసరావు సూచనలతో శాతనకోట గ్రామ తుంగభద్ర నదీతీరంలో సిబ్బందితో కలిసి దాడులు చేసి పట్టుకొని సీజ్ చేసినట్లుగా ఆయన తెలిపారు. 8మందిపై కేసు నమోదు చేసినట్లుగా ఆయన తెలిపారు.

## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి దంపతులు



**శ్రీశైలంప్రాజెక్టు,మే25,ప్రభాతవార్త :** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకునేందుకు శనివారంనాడు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ దంపతులు శ్రీశైలం వచ్చారు.ముందుగా వారు ప్రత్యేక హెలికాప్టర్‌లో హైదరబాద్ నుంచి సుండిపెంట హెలిప్యాడ్‌కు చేరుకున్నారు.హెలిప్యాడ్ వద్ద బిజెపి జిల్లా ఆధ్యక్షులు అబిరుచి మదు తదితర నాయకులు పుష్ప గుచ్ఛాలతో సాదర స్వాగతం పలికారు.తదుపరి సుండిపెంట హెలిప్యాడ్ గ్రౌండు నుండి శ్రీశైలంకు రోడ్డు మార్గంలో వాహనంలో బయలు దేరారు.అక్కడ నుండి శ్రీశైలంకు చేరుకున్నా అనంతరం శ్రీశైల మల్లన్న దర్శనార్థమై సతి సమేతంగా ఆలయం వద్దకు చేరుకున్నారు.ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయబద్దంగా ఆలయ ఏఈఓ హరిదాసు,అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు.తదనంతరం వారు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.తదుపరి అమ్మవారి అశీర్వచన ప్రాకార మండపంలో వేదపండితులు వేదాశీర్వాచనాలు వల్లించగా అర్చకస్వాములు తీర్థప్రసాదాలను అందించారు.తదుపరి వారికి ఆలయ ఏఈఓ హరిదాసు,మోహన్‌లు శేష వస్త్రములతో సత్కరించి లడ్డూ ప్రసాదాలు అందించారు.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.అనంతరం వారు ఆలయం వెలుపల విలేఖర్లతో మాట్లాడుతూ జ్యోతిర్లింగ క్షేత్రంమైన శ్రీశైల మల్లికార్జునుని లింగ దర్శనం చేసుకోవడం నా యొక్క భాగ్యం అని అన్నారు.అదే విధంగా నేడు మరో జ్యోతిర్లింగ దర్శనానికి వెళ్తుతున్నట్లు తెలుపుతూ దేశ ఎల్లప్పుడు సుఖసంతోషాలతో,పాడిపంటలతో అభివృద్ధి దశలో సాగుతూ ఉండాలని ఆ భగవంతున్ని కోరుకోవడం జరిగిందని అన్నారు.తదుపరి శ్రీశైలం నుండి రోడ్డు మార్గంలో వాహనంలో సుండిపెంట హెలిప్యాడ్ వద్దకు చేరుకోని తిరిగి హైదరబాద్‌కు వెళ్లారు.ముఖ్యమంత్రి రాకపోకల విషయంపై ఆత్మకూరు డి.ఎస్.పి శ్రీనివాసరావు పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం సర్కిల్ ఇన్స్‌పేక్టర్ ప్రసాదరావు,ఒకట పట్టణ ఎస్.ఐ లక్ష్మణ్‌రావులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని జింకమృతి



**మాధవరం(మంత్రాలయం), మే 25,ప్రభాతవార్త:**మండల పరిధిలోని మాధవరం గ్రామ సమీపంలో ఓ గుర్తు తెలియని వాహనం ఢీకొని జింక మృతిచెందినసంఘటన శనివారం చోటు చేసుకుంది.మాధవరం ఎస్ఐ కృష్ణమూర్తి తెలిపిన వివరాల మేరకు గ్రామ సమీపంలోని ఆదోని రోడ్డుపై వెళుతున్న జింకను గుర్తు తెలియని వాహనం ఢీకొంది.ఈ సంఘటనలో జింక అక్కడికక్కడే మృతి చెందింది.స్థానికులు గమనించి ఇచ్చిన సమాచారం మేరకు జింక మృతదేహాన్ని స్టేషన్‌కు తరలించి అటవీశాఖ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు.అటవీశాఖ అధికారులు జింక మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించి అంత్యక్రియలు చేశారన్నారు.వీరివెంట ఏఎస్ఐ బందేనవాజ్ పోలీస్ సిబ్బంది వీరాంజినేయులు,వీరేష్ తదితరులు ఉన్నారు.

## విజయా డైరీలో జరుగుతున్న అవనీతిపై విచారణ జరిపించండి




**నంద్యాల, మే 25,ప్రభాతవార్తప్రతినిధి :** రాయలసీమకే తలమానికమైన విజయాడైరీలో జరుగుతున్న అవినీతి తారాస్థాయికి చేరిందని చైర్మన్, డియం,సహా ప్రతి ఒక్కరుఅవినీతికి పాల్పడి ప్రజల డబ్బును దదారాళంగా ఖర్చు చేస్తూ విచ్చలవిడిగా ఎంజాయ్ చేస్తుంటే అదికారులు పట్టించుకోవడము లేదని సిఐటియు జిల్లా అద్యక్ష,ప్రధాన కార్యదర్శిలు ఏసురత్నం,ఏనాగరాజులు జిల్లా ఉపాధ్యోలు తోట మద్దులుపట్టణ అద్యక్ష కార్యదర్శిలులక్ష్మణ్,కె.మహమ్మద్‌గౌసులు అరోపించారు. శనివారము వారు విలేకర్లతో మాట్లాడుతూ విజయాడైరీ చైర్మన్‌గా జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారము చేసిన నాటి నుంచి నేటి వరకు ప్రజల సొమ్మును ధారాలంగా ఖర్చు చేస్తున్నారని మన రాష్ట్రంలో వాహనాలు నడుస్తున్న ఇతర రాష్ట్రాల నుంచి పెట్రోలు డీజల్‌లనువేయిస్తున్నామని పేరుతో పెద్దఎత్తున లేనిపోని ఖర్చులు చూపించి అవినీతికి పాల్పడుతూ బొగ్గు పాలు పెరుగు లాంటి వాటిని పక్క దోవ పట్టించి డబుబ్లఉ దండుకుంటున్నారని అరోపించారు. వీటిపై సమగ్ర విచారణ జరిపించాలని సాధ్థికంగా ఉన్న జిల్లా కల్కెరు వీటిపై శ్రద్ధ చూపించాలిన లుని పక్షంలో ప్రపజల సొమ్మును మరింత అవినీతి చేసే అవకాశము ఉందనిఒ ఇప్పటికే జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలనిఅనేక సోషియల్ మీడియా పేపర్లులో వస్తున్న అదికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడముఏ సరైనది కాదని ఎవరైతే బాదితులు ఉన్నారో వాళరి పైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల సొమ్మును ఇష్టానుసారంగా ఖర్చుల పేరుతో వృదా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియు అద్వర్యంలో విజయా డైరీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకునేంత వరకు పోరాటాలను ఉద్భతము చేస్తామని హెచ్చరించారు.